
# రాజ్యాంగానికి పునాది జీవించే హక్కు

గ్రూప్స్ ప్రత్యేకం
పాలిటీ

(ఆగస్టు 10 తరువాయి)




**19 (1 సి) నిబంధన: సంఘాలను ఏర్పాటు చేసుకునే స్వేచ్ఛ**

- భారతదేశంలోని పౌరులు రాజ్యానికి లోబడి సంఘాలను ఏర్పాటు చేసుకోవచ్చు.
- దేశంలో ప్రభుత్వ ఉద్యోగులకు సమ్మె చేసే హక్కు లేదు. అయితే ఫ్రాన్స్‌లో ప్రభుత్వ ఉద్యోగులకు సమ్మె చేసే హక్కు ఉంది.
- ఈ హక్కు 19 (1సీ)ను ప్రకరణ 19(4)లో పేర్కొన్న...

1. దేశ సారభౌమత్వానికి, సమగ్రతలకు భంగం కలిగించరాదు.
2. శాంతిభద్రతలకు భంగం కలిగించరాదు.
3. నైతిక విలువలకు, సభ్యతకు హాని కలిగించరాదు అనే పరిమితులకు లోబడి వినియోగించుకోవాలి.

**నోట్:** సైనికులకు సంఘాలు ఏర్పర్చుకునే హక్కు లేదు. దొంగలు, వ్యభిచారులు, తాగుబోతులు సంఘాలేర్పర్చుకోవడం శాంతిభద్రతలకు, నైతిక విలువలకు ప్రమాదం. కాబట్టి వారికి సంఘాలను ఏర్పర్చుకొనే హక్కు లేదు.

**నోట్:** 2011లో 97వ రాజ్యాంగ సవరణ ద్వారా IIIవ భాగంలోని ప్రకరణ 19 (1సీ)లో పేర్కొన్న 'లేదా సంఘాలు' అనే పదం తర్వాత 'లేదా సహకార సంఘాలు' అనే పదాన్ని కొత్తగా చేర్చారు.

- దేశ సార్వభౌమత్వ, సమగ్రతలకు, భంగం కలుగుతుందన్న కారణంగా జైషే మహమ్మద్, సిమి, లష్కర్-ఎ-తొయిబా, ఇండియన్ ముజాహిదీన్ వంటి సంస్థలను భారత ప్రభుత్వం నిషేధించింది.
- T.K. రంగరాజన్ Vs తమిళనాడు కేసులో (2003) సమ్మె చేయడం ప్రాథమిక హక్కు కాదని సుప్రీంకోర్టు ప్రకటించింది. భరత్‌కుమార్ కేసులో కేరళ హైకోర్టు బంద్‌లు రాజ్యాంగ విరుద్ధమని ప్రకటించగా, ఈ తీర్పును సుప్రీం కోర్టు కూడా సమర్థించింది.
- 2012లో 97వ రాజ్యాంగ సవరణ ద్వారా సహకార సంఘాలను 19(1సీ) అధికరణంలో చేర్చారు.

**దేశవ్యాప్త సంచార స్వాతంత్ర్యం**

**19 (1డి) అధికరణం:** భారతదేశంలో ప్రతిపౌరుడు ఏ ప్రాంతంలోనైనా సంచరించే స్వేచ్ఛ

- షెడ్యూల్డ్ తెగల సంరక్షణ కోసం నిషేధించిన ప్రాంతాల్లో సంచరించకూడదనే పరిమితులను ప్రభుత్వం విధించవచ్చు.
- అయితే ఈ హక్కు 19 (1) (డి)ను ప్రకరణ 19 (5)లో పేర్కొన్న .. సామాన్య ప్రజల సంక్షేమం, షెడ్యూల్డ్ తెగల ప్రయోజనాలు అనే పరిమితులను ఉంచుకొని వినియోగించుకోవాలి.

**నోట్:** ఖరాక్‌సింగ్ వర్సెస్ స్టేట్ ఆఫ్ ఉత్తరప్రదేశ్ కేసు, కౌసల్య వర్సెస్ స్టేట్ ఆఫ్ ఉత్తరప్రదేశ్ కేసు, అజయ్‌కామా వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసు ఈ అధికరణకు సంబంధించినవి.

**19 (1 ఇ) అధికరణం:** భారతదేశంలోని పౌరులు దేశంలో ఏ ప్రాంతంలోనైనా స్థిర నివాసం ఏర్పాటు చేసుకోవచ్చు.

- అయితే ఈ హక్కుపై ప్రకరణ 19 (5)లో పేర్కొన్న.. ప్రజా సంక్షేమం, షెడ్యూల్డ్ ప్రాంతాల ప్రయోజనాల దృష్ట్యా హేతుబద్ధమైన ఆంక్షలు విధించవచ్చు.

**నోట్:** 44వ రాజ్యాంగ సవరణ (1978) ద్వారా ఆస్తిని సంపాదించుకోవడానికి, అనుభవించడానికి, అన్యాక్రాంతం చేయడానికి సంబంధించిన 19 (1) (ఎఫ్)ను ప్రకరణ 19 నుంచి తొలగించారు.

**19 (1 జీ) అధికరణం:** భారతదేశంలోని ప్రతిపౌరుడు తన జీవిత పోషణకు అవసరమైన వృత్తి, వ్యాపార, వాణిజ్యం చేసుకోవడానికి స్వేచ్ఛ ఉంది.

- దొంగతనం, ఆయుధాల తయారీ, క్రయ విక్రయాలు నిషేధిస్తూ పరిమితులు విధించవచ్చు.
- ప్రజా సంక్షేమం దృష్ట్యా ప్రభుత్వం హేతుబద్ధమైన పరిమితులను ప్రకరణ 19 (6) ప్రకారం విధించవచ్చు.

**నేరం-శిక్ష నుంచి రక్షణ పొందే హక్కు**

20వ అధికరణం

- ఈ అధికరణం నేరం, శిక్షల నుంచి రక్షణ పొందడం గురించి తెలుపుతుంది.
- 20 (1) అధికరణం ప్రకారం ఏ చట్టం పరిధిలో నేరం చేయబడిందో ఆ నేరం జరిగినప్పుడు ఆ చట్టం దానికంటే ఎక్కువ శిక్ష విధించరాదు. దీన్నే No expost facto legislation అంటారు.
- 20 (2) అధికరణం ప్రకారం ఒక నేరానికి ఒకేసారి శిక్షించాలి. అంటే ఒకే నేరానికి రెండు శిక్షలు విధించరాదు. దీన్నే double geoparty అంటారు.
- 20 (3) అధికరణం ప్రకారం నేరం ఆరోపించబడిన వ్యక్తితో బలవంతంగా సాక్ష్యం చెప్పించరాదు. దీన్నే న్యాయ పరిభాషలో 'Self incrimination' అంటారు.
- క్రిమినల్ చట్టాలు అంటే - ప్రాస్పెక్టివ్ చట్టాలు
- సివిల్ చట్టాలైతే అవి అమల్లోకి వచ్చిన తర్వాత కాలానికే కాక గత కాలానికి వర్తించే విధంగా శాసనాలు చేయవచ్చు. వీటిని Retrospective Effective అంటారు.
- ఎంపీ శర్మ కేసులో సుప్రీంకోర్టు Testimonial compulsion చేయరాదని ప్రకటించింది.
- Testimonial compulsion అంటే తనకు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పరాదంటూ ఏ వ్యక్తిని నిర్బంధించి శిక్షించకూడదు.
- 'Audi Alteram Partem' అంటే చెప్పేది వినడం.

**జీవించే హక్కు లేదా వ్యక్తి స్వేచ్ఛకు, ప్రాణానికి రక్షణ హక్కు**

**21వ నిబంధన**

- దీన్ని ప్రాణ రక్షణ హక్కు అంటారు.
- ఇది వ్యక్తి స్వేచ్ఛ, జీవించే హక్కుకు సంబంధించింది.
- ప్రతి పౌరుడికి చట్టం నిర్ధారించిన పద్ధతిలో జీవించే హక్కు ఉంది. వ్యక్తి ప్రాణానికి, స్వేచ్ఛకు హాని చేయకూడదు.
- జీవించే హక్కు అత్యంత కీలకమైనది. ఇది మొత్తం రాజ్యాంగానికి పునాది వంటిది.
- వివాహం జీవించే హక్కులో అంతర్భాగం అని లల్లూసింగ్ కేసులో సుప్రీంకోర్టు ప్రకటించింది.

**21 (ఎ) అధికరణం-ఉచిత నిర్బంధ విద్య**

- ఇది ఉచిత నిర్బంధ విద్యాహక్కు గురించి వెల్లడిస్తుంది.
- ఆదేశిక సూత్రాల్లో 41, 45 అధికరణల్లో విద్యకు సంబంధించిన అంశాలు ఉన్నప్పటికీ సంపూర్ణ అక్షరాస్యత సాధించలేదు.

**ఉదా:** 2011 జనాభా లెక్కల ప్రకారం దేశ అక్షరాస్యత 73 శాతం, తెలంగాణ అక్షరాస్యత 66.46 శాతం మాత్రమే.

- విద్య మొదట రాష్ట్ర జాబితాల్లో ఉండగా స్వరణ్‌సింగ్ కమిటీ సూచన మేరకు 1976లో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా ఉమ్మడి జాబితాలో చేర్చారు.
- మోహిన్‌జైన్ Vs కర్ణాటక, ఉన్నికృష్ణన్ Vs ఆంధ్రప్రదేశ్ కేసుల్లో సుప్రీంకోర్టు విద్యాహక్కు అన్నది జీవించేహక్కులో అంతర్భాగమని, విద్య వ్యక్తి గౌరవాన్ని పెంపొందిస్తుందని, 6 నుంచి 14 ఏండ్ల పిల్లలందరికీ ఉచిత నిర్బంధ విద్య అందించాలని, విద్యాహక్కు లేదా పోటీ ప్రాథమిక హక్కులకు విలువలేదని ప్రకటించింది.
- ఉచిత నిర్బంధ విద్యాహక్కును 2002లో 86వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా 21(A) అధికరణంగా చేర్చారు.
- ఉచిత నిర్బంధ విద్యాహక్కు చట్టం- 2009 ద్వారా 6 నుంచి 14 ఏండ్లలోపు పిల్లలందరికీ విద్య అనే అంశం 2010, ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వచ్చింది.

**22వ అధికరణం**

- నిర్బంధం నుంచి రక్షణ పొందే హక్కు.
- చట్టాన్ని అతిక్రమించనిదే ఏ వ్యక్తిని కూడా నిర్బంధించరాదు.
- ఈ నిబంధన అక్రమ అరెస్టులకు నిర్బంధాలకు వ్యతిరేకంగా 3 రకాల రక్షణలు కల్పిస్తుంది.
- 22 (1) అధికరణం ప్రకారం ఒక వ్యక్తిని నిర్బంధించినప్పుడు అరెస్టుకు కారణాలు తెలపాలి.
- 22 (2) అధికరణం ప్రకారం నిర్బంధితుడు న్యాయరక్షణ పొందడానికి న్యాయవాదిని నియమించుకునే హక్కు ఉంది.
- 22 (3) అధికరణం అరెస్టు అయిన వ్యక్తిని 24 గంటల్లోపు దగ్గర్లోని మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపర్చాలి.
- 22 (4) అధికరణం ప్రకారం నిర్బంధించిన వారిని పోలీసు అధికారులు ప్రత్యేక చట్టాల ప్రకారం అరెస్టు చేసినప్పుడు 3 నెలల్లోపు సలహా సంఘం ముందు హాజరుపర్చాలి.
- ప్రత్యేక నిర్బంధ చట్టం ప్రకారం నిర్బంధించినప్పుడు 24 గంటల్లోపు కోర్టులో హాజరుపర్చాల్సిన అవసరం లేదు.
- సలహా సంఘంలో సంబంధిత రాష్ట్ర హైకోర్టు మాజీ న్యాయమూర్తి అధ్యక్షుడిగానూ, ఇతర రాష్ట్రాలకు చెందిన ఇద్దరు హైకోర్టు మాజీ న్యాయమూర్తులు సభ్యులుగా ఉంటారు.
- 1978లో 44వ రాజ్యాంగ సవరణ ద్వారా ప్రత్యేక చట్టాల పరిధిలో అరెస్టు చేసిన వారిని హాజరుపర్చాల్సిన గడువును 3 నెలల నుంచి 2 నెలలకు తగ్గించారు.

**నిర్బంధ చట్టాలు- 2 రకాలు**

- దండనాత్మక నిర్బంధం (PURITIVE DETENTION): ముద్దాయి నేరం నిరూపితం కాబడి కోర్టు విధించిన శిక్షను అమలు పర్చడానికి నిర్బంధిస్తారు.
- నివారక నిర్బంధం (PREVENTIVE DETENTION): చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకపోయినా, నిర్బంధంలో విచారణ లేకుండా, అనుమానితున్ని నేరం చేస్తాడేమోననే అనుమానంతో కింది చట్టాల ప్రకారం దేశ శాంతిభద్రతలను దృష్టిలో ఉంచుకొని ముందుగానే నిర్బంధిస్తారు. అవి..

**నిర్బంధ నిరోధక చట్టం** (PREVENTIVE DETENTION ACT)

- దీన్ని 1950లో రూపొందించి 1969లో రద్దు చేశారు. ఉదా : మద్రాసు రాష్ట్ర ప్రభుత్వం ఏకే గోపాలన్‌ను 1950లో ఈ చట్టంతోనే నిర్బంధించింది.

**అంతర్గత భద్రతా చట్టం** (Maintenance of Internal Security Act- MISA 1971)

- ఇందిరాగాంధీ 1971లో MISA చట్టాన్ని అమల్లోకి తేగా 1978లో మొరార్జీదేశాయ్ ప్రభుత్వం ఈ చట్టాన్ని రద్దు చేసింది.

**ఉగ్రవాద, కల్లోలపర్చే కార్యకలాపాల నివారణ చట్టం** (Terrorist and Disruptive Activities Act-TADA)

- ఈ చట్టాన్ని 1985లో రూపొందించగా (రాజీవ్‌గాంధీ ప్రభుత్వం) 1995లో పీవీ నరసింహారావు ప్రభుత్వం రద్దు చేసింది.

**ఉగ్రవాద నిరోధక చట్టం**-Prevention of Terrorism Act ( 2002)

- 2001, డిసెంబర్ 13న భారత పార్లమెంట్‌పై దాడి జరిగిన తర్వాత POTA బిల్లును 2002, మార్చి 26న పార్లమెంట్ ఉభయసభల సంయుక్త సమావేశంలో ఆమోదించారు.
- 2002లో NDA ప్రభుత్వం POTA బిల్లును రూపొందించగా, 2004లో యూపీఏ ప్రభుత్వం పోటా చట్టాన్ని రద్దు చేసింది.
- చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధక సవరణ చట్టం-2012, చట్ట వ్యతిరేక కార్యకలాపాల (నిరోధక) సవరణ చట్టం-2019
- జమ్ము కాశ్మీర్ ప్రజా భద్రతా చట్టం (1978 - సవరణ చట్టం 2018), దీనికింద జమ్ము కాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రులైన ఒమర్ అబ్దుల్లా, మహబూబా ముఫ్తిలను అదుపులోకి తీసుకోవడం జరిగింది.

**కేసులు**

- ఏకే గోపాలన్ వర్సెస్ స్టేట్ ఆఫ్ మద్రాస్ కేసు (1950)లో సుప్రీంకోర్టు ఒక వ్యక్తిని అరెస్ట్ చేసినప్పుడు అతనిని ఏ కారణాలపై అరెస్ట్ చేస్తున్నారో ఆ కారణాలను అతనికి తెలియజేయడం సదరు పోలీస్ అధికారి బాధ్యత, అరెస్టయిన వ్యక్తి తన ప్రతివాదనను రూపొందించుకునేందుకు, అరెస్ట్‌కు గల తన కారణాలను అతను తెలుసుకొని ఉండాలి.

## విద్య, ఉద్యోగ సమాచారం

### న్యూ ఇండియా అస్యూరెన్స్‌లో...

**న్యూ ఇండియా అస్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్‌లో ఏవో పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 170
- పోస్టులు: అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్
- విభాగాలు: జనరలిస్ట్, అకౌంట్స్
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: సెప్టెంబర్ 29
- వెబ్‌సైట్: https://www.newindia.co.in

### జేఎన్ఏఆర్‌డీడీసీలో....

**జవహర్‌లాల్ నెహ్రూ అల్యూమినియం రీసెర్చ్ డెవలప్‌మెంట్ అండ్ డిజైన్ సెంటర్ (జేఎన్ఏఆర్‌డీడీసీ)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 14
- పోస్టులు: కాంట్రాక్ట్యువల్ సైంటిస్ట్, కన్సల్టెంట్
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- వెబ్‌సైట్: https://jnarddc.gov.in

### ఐఐటీలో ఎంబీఏ

**చెన్నైలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ టెక్నాలజీ (ఐఐటీ) లో ఎంబీఏ ప్రోగ్రామ్‌లో ప్రవేశాల కోసం ప్రకటన విడుదలైంది.**

- ప్రోగ్రామ్: ఎగ్జిక్యూటివ్ ఎంబీఏ
- కోర్సు కాలవ్యవధి: రెండేండ్లు
- అర్హతలు: కనీసం 60 శాతం డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు మూడేండ్ల పని అనుభవం ఉండాలి.
- దరఖాసు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: అక్టోబర్ 20
- వెబ్‌సైట్: https://doms.iitm.ac.in

### ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్


పోటీ పరీక్షల ప్రత్యేకం

- సివిల్స్ ప్రిలిమ్స్ ప్రశ్నపత్రం విశ్లేషణ, చరిత్ర బిట్స్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# ఈశాన్య రైతుల కోసం ప్రారంభించిన NE-RACE పోర్టల్ పూర్తిపేరు ?

పోటీ పరీక్షల ప్రత్యేకం
కరెంట్ అఫైర్స్

సెప్టెంబర్ 2 తరువాయి




5. పాల్ కగామే ఏ దేశ అధ్యక్షుడిగా నాల్గోసారి తిరిగి ఎన్నికయ్యారు?
 1) ఉగాండా 2) రువాండా
 3) బ్రూనే 4) టాంజానియా
6. మహారాష్ట్ర రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ చైర్మన్‌గా ఇటీవల ఎవరు నియమితులయ్యారు?
 1) గౌరవ్ బెనర్జీ 2) జితా ఆహిర్
 3) ప్రదీప్ సింగ్ 4) మనోజ్ సానిక్
7. యూరోపియన్ పార్లమెంట్ అధ్యక్షురాలిగా రెండోసారి ఎన్నికైన రాబర్ట్ మెట్సోలా ఏ దేశానికి చెందినది?
 1) రష్యా 2) మాల్టా
 3) స్మాలియా 4) యూకే
8. 2024, జూలైలో విడుదల చేసిన ఐఎంఎఫ్ నివేదిక ప్రకారం 2025-26 భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధి రేటు ఎంత?
 1) 6.5 శాతం 2) 7.2 శాతం
 3) 7 శాతం 4) 6.8 శాతం
9. డా. జితేంద్ర సింగ్ ఆసియాలో మొదటిసారి ఆరోగ్య పరిశోధన సంబంధిత ప్రీ క్లినికల్ నెట్‌వర్క్ సదుపాయాన్ని ఏ నగరంలో ప్రారంభించారు?
 1) ఘజియాబాద్ 2) బెంగళూరు
 3) ఫరియాబాద్ 4) గురుగ్రామ్
10. ఏఎస్ఐ సర్వే ప్రకారం, భోజ్‌శాల కాంప్లెక్స్, ఆలయ అవశేషాల నుంచి నిర్మించారు. భోజ్‌శాల కాంప్లెక్స్ మధ్యప్రదేశ్ ఏ ప్రదేశంలో ఉంది?
 1) జబల్‌పూర్ 2) ధార్
 3) ఉజ్జయిని 4) భోపాల్
11. భారతదేశంలోనే అత్యంత పొడవైన పట్టణ సొరంగ ప్రాజెక్‌ను ప్రధాన మోదీ ఇటీవల ఏ రాష్ట్రంలో ప్రారంభించారు?
 1) ఉత్తరప్రదేశ్
 2) హిమాచల్ ప్రదేశ్ 3) కర్ణాటక
 4) మహారాష్ట్ర
12. కజికిస్థాన్‌లోని అస్తానాలో జరిగిన 35వ అంతర్జాతీయ జీవశాస్త్ర ఒలింపియాడ్‌లో బంగారు పతకాన్ని ఎవరు గెలుచుకున్నారు?
 1) ఇషాన్ పెండ్సేకర్
 2) షర్జిత్ శివకుమార్
 3) వేదాంత్ సాక్రే
 4) యశ్వీ కుమార్
13. ఏ రంగంలో పరిశోధనను మెరుగుపరచడానికి ఐసీఏఆర్ ఒక శాస్త్రవేత్త-ఒక ఉత్పత్తి అనే కార్యక్రమాన్ని ప్రారంభించింది?
 1) బయోటెక్నాలజీ
 2) అగ్రికల్చర్ అండ్ యానిమల్ హస్బెండరీ
 3) ఎన్విరాన్‌మెంటల్ ప్రొటెక్షన్
 4) ఫుడ్ ప్రాసెసింగ్
14. పారిస్ ఒలింపిక్స్ 2024 కోసం భారత దేశ బృందంలో ఏ క్రీడలో అత్యధిక అథ్లెట్లు పాల్గొన్నారు?
 1) షూటింగ్ 2) హాకీ
 3) రెజ్లింగ్ 4) అథ్లెటిక్స్
15. 'ది ప్రిజనర్ ఆఫ్ భోపాల్' పేరుతో ఒక చారిత్రక కల్పిత నవలను ఎవరు ప్రచురించారు?
 1) రస్కిన్ బాండ్ 2) సల్మాన్ రష్దీ
 3) టిమ్ వాకర్
 4) అరుంధతి రాయ్

జవాబులు

| | | | |
|---|---|---|---|
| 5.2 | 6.4 | 7.4 | 8.1 |
| 9.3 | 10.2 | 11.4 | 12.3 |
| 13.2 | 14.4 | 15.3 | |

1. 2024, జూలైలో ఏ బ్యాంక్ 7.25 శాతం వడ్డీ రేటుతో 444 రోజుల టర్మ్ డిపాజిట్ స్కీం అమృత వృష్టిని ప్రారంభించింది?
 1) యాక్సిస్ బ్యాంక్ 2) ఎస్‌బీఐ
 3) హెచ్‌డీఎఫ్‌సీ 4) కెనరా బ్యాంక్
2. ఈశాన్య రైతుల కోసం ఇటీవల ప్రారంభించిన NE-RACE పోర్టల్ పూర్తిపేరు ?
 1) North East Region Agriculture Commodity Connect
 2) North East Region Agricultural Commodity E-commerce
 3) North East Region Commodity E-connect
 4) North East Region Agro commodity E-connect
3. 2024, జూలైలో ఆసియా డెవలప్‌మెంట్ బ్యాంక్ భారతదేశంలో దేనికోసం ఫైనాన్స్ చేయడానికి మిలియన్ రుణాన్ని ఆమోదించింది?
 1) To strengthen Pandemic Preparedness and Response
 2) To Improve liability, mobility in india
 3) For Rooftop Solar System in India
 4) For Delhi - Meerut RRTS
4. కె. పాల్ థామస్ మూడు సంవత్సరాల పాటు ఏ బ్యాంక్ ఎండీ, సీఈవోగా నియమితులయ్యారు?
 1) AU Small Finance Bank Ltd.
 2) Capital Small Finance Bank ltd
 3) Equitas Small Finance Bank ltd
 4) ESAF Small Finance Bank
5. ఆసియా పారాలింపిక్ కమిటీ దక్షిణాసియాకు ఉప-ప్రాంతీయ ప్రతినిధిగా ఎవరు ఎంపికయ్యారు?
 1) Avani Lekhara
 2) Devendra Jhajharia
 3) Deepa Malik
 4) Devika Malik
6. గ్లోబల్ సీఈవో క్లైమెట్ లీడర్స్ అలయన్స్ సహ అధ్యక్షుడిగా ఎవరు నియమితులయ్యారు?
 1) Sumant Sinha
 2) Jetha Ahir
 3) Pradeep Singh Kharola
 4) Inder Palsingh Bindra
7. డాల్ఫీ జోస్ ఏ బ్యాంక్ హోల్‌టైం డైరెక్టర్ ఎగ్జిక్యూటివ్, డైరెక్టర్స్‌గా నియమితులయ్యారు?
 1) యాక్సిస్ బ్యాంక్
 2) సౌత్ ఇండియా బ్యాంక్
 3) ధనలక్ష్మీ బ్యాంక్
 4) కర్ణాటక బ్యాంక్
8. 2024, జూలైలో ఏ బీమా కంపెనీ బ్యాంక్ అస్యూరెన్స్‌ని పెంచడానికి ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్‌లో భాగస్వామ్యం కలిగి ఉంది?
 1) బజాజ్ ఆలయన్స్ జనరల్ ఇన్సూరెన్స్
 2) భారతీ ఆక్సా జనరల్ ఇన్సూరెన్స్
 3) కొటక్ మహీంద్రా లైఫ్ ఇన్సూరెన్స్
 4) లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా
9. 'పవర్ విత్ ఇన్ - ది లీడర్‌షిప్ లెగసీ ఆఫ్ నరేంద్ర మోదీ' అనే పుస్తక రచయిత ఎవరు?
 1) ఎస్ సుబ్రహ్మణ్యన్
 2) డా. ఆర్ బాల సుబ్రహ్మణ్యన్
 3) అమితవ్ ఘోష్
 4) డా. ఎస్ జయ్ శంకర్
10. 2024, జూలైలో విశేషమైన విజయాన్ని సాధించినందుకు వార్తలో కనిపించిన శౌర్య కింది వాటిలో ఏ క్రీడతో సంబంధం కలిగి ఉన్నారు?
 1) టెన్నిస్ 2) షాట్‌పుట్
 3) స్క్వాష్ 4) వుషు
11. ఆసియా డెవలప్‌మెంట్ బ్యాంక్ 2025-26 ఆర్థిక సంవత్సరానికి భారతదేశ జీడీపీ అంచనా ఎంత శాతం ?
 1) 7.0 % 2) 7.3 %
 3) 7.2 % 4) 7.5 %
12. నెల్సన్ మండేలా అంతర్జాతీయ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం ఏ రోజున నిర్వహిస్తారు?
 1) జూలై 15 2) జూలై 16
 3) జూలై 17 4) జూలై 18
13. భారత నౌకాదళం కోసం రష్యాలో నిర్మాణంలో ఉన్న రెండు స్టెల్త్ ఫ్రిగేట్‌ల పేర్లు ?
 1) Vikranth and Vikramaditya
 2) Kolkata and kochi
 3) Tushil and Tamal
 4) Vikranth and Kochi
14. విదేశాంగ మంత్రి జైశంకర్ దేశంలోని మొదటి విదేశీ జన ఔషధి కేంద్రాన్ని ఏ దేశంలో ప్రారంభించారు?
 1) ఫ్రాన్స్ 2) మారిషస్
 3) యూకే 4) రష్యా
15. ఎలక్ట్రానిక్స్ తయారీలో ఏ సంవత్సరం నాటికి 500 బిలియన్ యూఎస్ డాలర్లను సాధించాలని భారతదేశం లక్ష్యంగా పెట్టుకుంది?
 1) 2025 2) 2030
 3) 2035 4) 2040

జవాబులు

| | | | |
|---|---|---|---|
| 1.2 | 2.3 | 3.3 | 4.4 |
| 5.3 | 6.1 | 7.2 | 8.4 |
| 9.2 | 10.3 | 11.3 | 12.4 |
| 13. | 14. | 15. | |

1. దేశంలోని వాయిస్ ఓవర్ ఆర్టిస్టుల కోసం నేషనల్ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్ఎఫ్‌డీసీ), నెట్‌ఫ్లిక్స్ ప్రారంభించిన అప్ స్కిల్లింగ్ ప్రోగ్రాం పేరు?
 1) The Sound Box
 2) The Taxtbox
 3) The Voice Box
 4) The Teleprompter
2. అంతరిక్ష పరిశోధన కమిటీ ఏ అంతరిక్ష శాస్త్రవేత్తను COSPAR హ్యారీ మాస్సే అవార్డుతో సత్కరించింది?
 1) S. Somanath
 2) Ritu Karidhal
 3) K Sivan
 4) Prahlad Chandra Agarwal
3. 2024, జూలైలో ఏ సంస్థ నిబంధనలను ఉల్లంఘించిందని పేర్కొంటూ బజాజ్ ఫైనాన్స్‌పై రూ.2 కోట్లు, ఏగాన్ లైఫ్ ఇన్సూరెన్స్ (నేటి బంధన్ లైఫ్ ఇన్సూరెన్స్)పై రూ.1 కోటి జరిమానా విధించింది?
 1) NABARD
 2) IRDAI
 3) RBI 4) SEBI
4. కిర్లోస్కర్ గ్రూప్‌లో భాగమైన నాన్-బ్యాంక్ ఫైనాన్షియల్ కంపెనీ ఆర్కా ఫిన్ క్యాప్, 2024, జూలైలో లోన్‌లను అందించడానికి ఏ బ్యాంక్‌తో భాగస్వామ్యం కలిగి ఉంది?
 1) Central Bank of India
 2) Indian Overseas Bank
 3) Union Bank of India
 4) Karnataka Bank
5. 2024, జూలైలో విశేషమైన విజయాన్ని సాధించి వార్తల్లో కనిపించిన కవిన్ కింది వాటిలో ఏ క్రీడకు సంబంధించిన వాడు?
 1) టెన్నిస్ 2) షాట్‌పుట్
 3) రేసింగ్ 4) వుషూ
6. ఆక్స్‌ఫర్డ్ బుక్‌స్టోర్ ఆర్ట్ బుక్‌ప్రైజ్‌ని గెలుచుకున్న 'తంత్ర ఆన్ ద ఎడ్జ్' పుస్తక రచయిత ఎవరు?
 1) అమితవ్ ఘోష్
 2) విక్రమ్ సేథ్
 3) మధు ఖన్నా 4) జంపా లహరి
7. జూలై 26 నుంచి ఆగస్టు 11 వరకు జరగనున్న పారిస్ ఒలింపిక్స్ 2024లో భారతదేశం నుంచి ఎంతమంది అథ్లెట్లు పాల్గొంటున్నారు?
 1) 195 2) 117
 3) 140 4) 114
8. సిడ్నీలో కొత్త క్రికెట్ అకాడమీని స్థాపించడానికి ఏ ఐపీఎల్ జట్టు సిద్ధంగా ఉంది?
 1) Chennai Super Kings
 2) Mumbai Indians
 3) Royal Challangers Bangalore
 4) Kolkata Knight Riders
9. 'జాతీయ ఫుట్‌బాల్ దినోత్సవాన్ని' ప్రతి సంవత్సరం ఏ రోజున జరుపుకొంటారు?
 1) 17 జూలై 2) 18 జూలై
 3) 19 జూలై 4) 20 జూలై
10. వినయ్ మోహన్ క్వాత్రా ఏ దేశానికి భారత కొత్త రాయబారిగా నియమితులయ్యారు?
 1) అంగోలా 2) ఆస్ట్రేలియా
 3) ఆస్ట్రియా 4) అమెరికా
11. యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలిగా ఉర్సులా వాన్‌డెర్ తిరిగి ఎన్నికయ్యారు. ఆమె ఏ దేశానికి చెందినది?
 1) ఫ్రాన్స్ 2) ఇటలీ
 3) జర్మనీ 4) ఐర్లాండ్
12. సౌర వ్యవస్థ వెలుపల ఎన్ని కొత్త గ్రహాలను నాసా కనుగొన్నది?
 1) 5 2) 6
 3) 8 4) 10

జవాబులు

| | | | |
|---|---|---|---|
| 1.3 | 2.4 | 3.2 | 4.1 |
| 5.3 | 6.3 | 7.2 | 8.1 |
| 9.3 | 10.4 | 11.3 | 12.2 |

సత్యనారాయణ
టాపర్స్ ఇన్‌స్టిట్యూట్,
దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్
9652578639

